క్లుప్తంగా

రాష్ట్రస్థాయికి ఎంపిక



శాయంపేట : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సాయిప్రియ హైదరాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి స్వీప్ కాంపిటీషన్‌లో పాల్గొన్నారు. ఇటీవల జరిగిన మండల, జిల్లా స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబర్చగా హైదరాబాద్‌లోని టెక్‌మహీంద్రా కంపెనీలో ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన రాష్ట్రస్థాయి కంపిటీషన్‌లో సాయిప్రియ ఎంపికైంది. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, ఉపాధ్యాయులు అభినందించారు.

పేదల బతుకులు మార్చాలి

శాయంపేట : నాణ్యతలేని బతుకమ్మ చీరలు పంపిణీ చేయడం కాకుండా పేదల బతుకులు మార్చే విధంగా ప్రభుత్వం చర్య తీసుకుంటే బాగుంటుందని డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మంద సురేష్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. హుజూరాబాద్ తరహాలో దళిత బంధు, గృహలక్ష్మి పథకాలను మండలంలోని అన్ని గ్రామాలకు చెందిన అర్హులకు అందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. గ్రామాల యువకులు కేసీఆర్ అందిస్తున్న క్రీడా కిట్లను కోరుకోవడం లేదని, వారి బతుకులు మారేందుకు ఉద్యోగాలు కోరుకుంటున్నారని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన నిరుద్యోగ భృతి హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అధికార పార్టీ కార్యకర్తలకే అందుతున్నాయని, అర్హులైన ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు.

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



కమలాపూర్: ఈ నెల 15, 16, 17 తేదీల్లో నిర్వహించనున్న డీటీఎఫ్ రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని డీటీఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీనివాస్, శ్రీనాథ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్సీ కార్యాలయ ఆవరణంలో గురువారం మహాసభలకు సంబంధించిన వాల్‌పోస్టర్లు, ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. అఖిల భారత విద్యా హక్కుల వేదిక చైర్మన్ ప్రొఫెసర్ జగ్‌మోహన్‌సింగ్ ప్రారంభించనున్న ఈ మహాసభలకు ప్రొఫెసర్ నరసింహారెడ్డి, పద్మజాశ, సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి, డాక్టర్ విదాస్‌గుప్తా, వేణుగోపాల్, కన్నెగంటి రవి, హరగోపాల్, శ్రీనివాస్, పట్నాయక్, వరలక్ష్మి, జస్టిస్ సుదర్శన్‌రెడ్డి, డీటీఎఫ్ రాష్ట్ర నాయకులు, మేధావులు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, సంజీవరెడ్డి, అంజనీదేవి, నరసింహచారి, పీడబ్ల్యూసీ పవన్‌కుమార్, చంద్రమోహన్‌రెడ్డి, కాంతయ్య, సువర్ణ, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్, రవీందర్, సురేష్, విజయ, ఓదెలు, పోచయ్య, సాయిప్రసాద్ పాల్గొన్నారు.

కుక్కలను నియంత్రించాలి



పరకాల: పట్టణ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న కోతులు, పందులు, కుక్కల నివారించేందుకు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్‌పర్సన్ అనిత అన్నారు. ఈ నెల 9వ తేదీన రాష్ట్ర మంత్రి కేటీఆర్ పరకాల పర్యటన సందర్భంగా గురువారం అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లపై చర్చించడంతో పాటు దసరా ఏర్పాట్లకు కావాల్సిన నిధుల కేటాయింపులపై తీర్మానం చేశారు. అదే విధంగా కోతులు, పందులు, కుక్కల నుంచి పట్టణ ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఉన్నందున వాటి నియంత్రణపై దృష్టిసారించాలని సూచించారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ విజయ్‌పాల్‌రెడ్డి, కమిషనర్ శేషాంజన్‌స్వామి, ఏఈ వంశీకృష్ణ, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అర్హులకు దళితబంధు ఇవ్వాలి



శాయంపేట : మండలంలోని అర్హులకు దళిత బంధు ఇవ్వాలని ఏబీఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు తూర్పాటి రాజకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అధికార పార్టీ కార్యకర్తలకే దళితబంధును అప్పగిస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ నాయకుల కనుసన్నల్లో దళితబంధు జాబితా తయారు అయ్యిందని ఆరోపించారు. అధికారులు స్పందించి వెంటనే అర్హులను గుర్తించాలని, లేని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నజీర్, అంబాల లక్ష్మణ్, అరుణ్, అభివర్ధన్ పాల్గొన్నారు.

ఆడపడుచులకు పండుగ కానుక

- సద్దుల బతుకమ్మకు కేసీఆర్ ఇచ్చిన చీరలు ధరించాలి
- జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి


పరకాల : బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

శాయంపేట : రాష్ట్రంలోని ఆడపడుచులకు సీఎం కేసీఆర్ దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరలు అందిస్తున్నారని జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండలంలోని వసంతాపూర్, గంగిరేణిగూడెం, కొప్పుల, జోగంపల్లి, మైలారం, పెద్దకోడెపాక, గోవిందాపూర్, సూరంపేట, గట్లకానిపర్తి, నర్సింహులపల్లి గ్రామాల్లోని మహిళలకు ప్రభుత్వం నుంచి వచ్చిన బతుకమ్మ చీరలను గురువారం ఆమె పంపిణీ చేశారు. సీఎం కేసీఆర్ అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వం అందించిన బతుకమ్మ చీరలను మహిళలు సద్దుల బతుకమ్మ రోజున ధరించి సంతోషంగా బతుకమ్మ ఆడాలని కోరారు.

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి: భీమదేవరపల్లి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ప్రభుత్వం నుంచి వచ్చిన బతుకమ్మ చీరలను ఎంపీపీ జక్కుల అనిత గురువారం మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని పండుగలకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఆడబిడ్డలు బతుకమ్మ వేడుకలు సంబురంగా జరుపుకునేందుకు బతుకమ్మ చీరలు అందిస్తోందన్నారు. బతుకమ్మ వేడుకలను మహిళలు ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్, ఎంపీడీఓ భాస్కర్, తహసీల్దార్ వెంకటభాస్కర్, సర్పంచ్ సాతూరి స్వాతి, ఎంపీటీసీ రమ పాల్గొన్నారు.

పరకాలలో..

పరకాల: దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను మున్సిపాలిటీ పరిధిలోని 10, 13, 14 వ వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత గురువారం పంపిణీ చేశారు. మహిళలకు సీఎం కేసీఆర్ పండుగ కానుకగా చీరలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, కౌన్సిలర్లు శనిగరపు రజనీ, పసుల లావణ్య, మార్క ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.


ఎల్కతుర్తి: భీమదేవరపల్లిలో బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

కమలాపూర్‌లో..

కమలాపూర్ : బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను ఎంపీపీ తడక రాణి, జెడ్పీటీసీ లాండిగె కల్యాణి గురువారం లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెండ్యాల రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మౌటం రమేష్, ఎంపీడీఓ పల్లవి, ఎంపీఓ విమల, ఈఓ రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు : చీరలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ఆత్మకూరు: మండల కేంద్రంలోని వివిధ గ్రామాలతో పాటు వివిధ గ్రామాల్లో ప్రభుత్వం నుంచి వచ్చిన బతుకమ్మ చీరలను వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి గురువారం లబ్ధిదారులకు అందించారు. మహిళలకు సీఎం కేసీఆర్ పండుగ కానుక అదించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ వంగాల స్వాతిభగవాన్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ రేవూరి జయపాల్‌రెడ్డి, వార్డు సభ్యుడు పాదిల సదయ్య పాల్గొన్నారు. అలాగే పెంచికలపేటలో సర్పంచ్ కోరె లలిత, కటాక్షపూర్‌లో సర్పంచ్ మచ్చిక యాదగిరిగౌడ్ పంపిణీ చేశారు.

కొలువు సాధించిన వారికి ఘన సన్మానం


ఎల్కతుర్తి : వల్బాపూర్‌లో అభ్యర్థులను సన్మానిస్తున్న సర్పంచ్ అంబాల మమత


భీమదేవరపల్లిలో అభ్యర్థులను శాలువాతో సన్మానించిన జెడ్పీటీసీ వంగ రవీందర్

ఎల్కతుర్తి: ఇటీవల విడుదలైన పోలీస్ కానిస్టేబుల్ ఫలితాల్లో భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ గ్రామంలో స్పందన చారిటబుల్ ట్రస్ట్, ముల్కనూర్ గ్రాడ్యుయేషన్ సంయుక్తంగా నిర్వహించిన ప్రజాగ్రంథాలయానికి చెందిన పదిమంది విద్యార్థులు పోలీస్‌శాఖలో ఉద్యోగాలు సాధించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ ఆధ్వర్యంలో గురువారం సన్మాన సభ ఏర్పాటు చేశారు. జెడ్పీటీసీ వంగ రవీందర్ ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు శాలువాతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కష్టపడి చదివి పోలీస్‌శాఖలో కొలువులు సాధించడం గర్వకారణమన్నారు. అలాగే ఎల్కతుర్తి మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన ఐదుగురు పోలీస్‌శాఖలో కొలువులు సాధించగా స్థానిక సర్పంచ్ అంబాల మమతప్రతాప్ వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. మానస, తంగళ్లపల్లి అనిల్, పోలిరెడ్డి హరికృష్ణ, పెండ్యాల అనిల్, నాగరాజు పాల్గొన్నారు.

రానున్న ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌ను బొంద పెట్టాలి


ప్రచారం చేస్తున్న నాయకులు

శాయంపేట : మాయమాటలతో రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేస్తున్న బీఆర్‌ఎస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ప్రజలందరూ కలిసి బొందపెట్టాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ కార్డు స్కీంలను మండల కేంద్రంలో గురువారం ఇంటింటికీ ప్రచారం చేసి కరపత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్యారంటీ కార్డుల స్కీంలను ప్రచారం చేస్తుంటే ప్రజల నుంచి అపూర్వ స్పందన వస్తోందన్నారు. గతంతో ఇచ్చిన హామీలను నెరవేర్చని బీఆర్‌ఎస్ పార్టీ, సీఎం కేసీఆర్‌పై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గడపగడపకు వెళ్లి కాంగ్రెస్ ఇచ్చిన హామీలను తెలుపాలని కోరారు. నాయకులు వలీహైదర్, మామిడిపల్లి సాంబయ్య, రవీందర్, రాజు, రవిపాల్, మార్కండేయ, రాజేందర్, కట్టయ్య, నాగరాజు, శ్రీను, చిరంజీవి పాల్గొన్నారు.

పెంచిన వేతనాలను తక్షణమే చెల్లించాలి



ఆత్మకూరు : ధర్నా చేస్తున్న కార్మికులు



శాయంపేట : నిరసన తెలుపుతున్న కార్మికులు

ఆత్మకూరు: తమకు పెంచిన వేతనాలను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షురాలు వైనాల విజయ డిమాండ్ చేశారు. ఈ మేరకు మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రం ఎదుట గురువారం ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా విజయ మాట్లాడుతూ తమకు పెంచిన వేతనాలను ప్రభుత్వం ఇప్పటి వరకూ చెల్లించలేదన్నారు. సరుకులు, వంటగ్యాస్, వంటపాత్రలను ప్రభుత్వం అందిస్తేనే విద్యార్థులకు అల్పాహారం ఇస్తామని తేల్చి చెప్పారు. సంఘం బాధ్యులు అజ్మత్‌బేగం, సునిత, కవిత, పరికిరాల రజిత, వనమ్మ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ మండల అధ్యక్షురాలు మామిడి రాధమ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు సకాలంలో అందించకపోవడంతో అప్పులు చేసి నెట్టుకొస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు రమ, స్వప్న, మౌనిక, సంధ్య, రమ్య, సునిత, నర్మద, సుజాత, సంధ్య, రజిత, సమ్మక్క, శారద, మల్లమ్మ పాల్గొన్నారు.



కమలాపూర్ : ధర్నా చేస్తున్న కార్మికులు

కమలాపూర్: మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలతో పాటు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ధర్ముల రామ్మూర్తి డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్న కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించాలన్నారు. మండల అధ్యక్షురాలు ఒస్కుల ఇందిర, రాజమ్మ, అమరావతి, సుభద్ర, లక్ష్మి, స్వప్న, కోమల, భాగ్య, కమల, సారయ్య, స్వరూప, సంధ్యారాణి, రజిత, రాజేశ్వరి, సమ్మక్క, సుజాత, రమ పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలి


జీపీని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

నడికూడ: నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న తమను మరోసారి ఆశీర్వదించి గెలిపించాలని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. మండలంలో రూ.60లక్షల నిధులతో నిర్మాణం చేసిన ధర్మారం, చౌటుపర్తి, ముస్త్యాలపల్లి మూడు గ్రామ పంచాయితీల భవనాలను, ముస్త్యాలపల్లి బస్‌షెల్టర్‌ను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీపడకుండా ముందుకెళ్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌తో పాటు తనను కూడా ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు చేసిన తెలంగాణ రాష్ట్రంలో, పరకాల నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ విజయం ఖాయమన్నారు. తప్పుడు హామీలతో మోసం చేయాలని చూస్తున్న కాంగ్రెస్, బీజేపీ నాయకులను ఊరురా నిలదీయాలని పిలుపునిచ్చారు. సర్పంచ్‌లు ఉమ, కృష్ణమూర్తి, బొట్ల సంధ్య, పరకాల మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ హైమావతి పాల్గొన్నారు.

9న పరకాలకు మంత్రి కేటీఆర్ రాక


ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

పరకాల: మంత్రి కేటీఆర్ ఈ నెల 9న పరకాలలో మున్సిపాలిటీ భవనాన్ని ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెలిపారు. ఈ మేరకు గురువారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి భవన ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులను వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ టి.శేషాంజన్‌స్వామిని ఆదేశించారు. కార్యక్రమంలో పరకాల మున్సిపల్ చైర్‌పర్సన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయ్‌పాల్‌రెడ్డి, బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పోరాటాలకు గొర్రెలకాపరులు సిద్ధం కావాలి


మాట్లాడుతున్న లింగయ్య యాదవ్

ధర్మసాగర్: సమస్యల పరిష్కారం, హక్కుల సాధనకు గొర్ల కాపరులు ఐక్య పోరాటాలు నిర్వహించేందుకు సిద్ధం కావాలని కేయూసీ జర్నలిజం ప్రొఫెసర్ దాడబోయిన శ్రీకాంత్ యాదవ్, గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య యాదవ్ పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో మేకల సాంబరాజు అధ్యక్షతన గురువారం ఆ సంఘం మండల సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గొర్రెలు, మేకల మేత కోసం ప్రభుత్వ బంజరు, పోరంబోకు భూములు, చెరువులో ఉన్న తుమ్మ చెట్లను జీఓ 559, 1016 ద్వారా కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గొల్ల కురుమల కోసం గొర్రెల పంపిణీ చేపట్టి, రెండో విడత 1243 డీడీలు కట్టించుకొని ఇప్పటి వరకూ గొర్రెలను అందించలేదని అన్నారు. సత్వరమే గొర్రెల పంపిణీ చేయనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరించారు. తమ సమస్యలు పరిష్కరించనిఎడల రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేసి బీఆర్‌ఎస్‌ను ఓడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ రొండి రాజు, తొట్టి భీమన్న, కుమార్, పరశురాములు, రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, సమ్మన్న, సాయిమల్లు, చేరాలు, శ్రీకాంత్, రాజయ్య, రాజు, రాజశేఖర్, వైకుంఠం, రాజయ్య, మల్లేశం, చినరాజు, కోటేశ్వర్, కట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో మెళకువలు నేర్చుకోవాలి


ఉచిత కుట్టుమిషన్ శిక్షణను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

దామెర: ఉపాధి శిక్షణలో మహిళలు మెళకువలు నేర్చుకోవాలని ఎంపీపీ కాగితాల శంకర్ అన్నారు. మండల కేంద్రంలో పోచంపల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం కుట్టుమిషన్ శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేయగా ఆయన హాజరై ప్రారంభించారు. స్వయం ఉపాధి శిక్షణ పొందిన మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని అన్నారు. వైస్ ఎంపీపీ జాకిర్‌అలీ, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృపాకర్ రెడ్డి, దళితబంధు మండల చైర్మన్ కృష్ణమూర్తి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రాము, నాయకులు శంకర్, మల్లయ్య, కమలాకర్, సంపత్, రవి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి


శాయంపేట : స్పోర్ట్స్ కిట్లు అందజేస్తున్న జ్యోతి


కమలాపూర్‌లో ఎంపీపీ, జెడ్పీటీసీ..

ఎల్కతుర్తి: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి వహిస్తోందని ఎంపీపీ జక్కుల అనిత అన్నారు. భీమదేవరపల్లి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్పోర్ట్స్ కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడుతాయన్నారు. జెడ్పీటీసీ వంగ రవీందర్, ఎంపీడీఓ భాస్కర్ పాల్గొన్నారు.

శాయంపేట : మండలంలోని వసంతాపూర్, గంగిరేణిగూడెం, కొప్పుల, జోగంపల్లి, మైలారం, పెద్దకోడెపాక, గోవిందాపూర్, సూరంపేట, గట్లకానిపర్తి, నర్సింహులపల్లి గ్రామాల్లోని క్రీడాకారులకు ప్రభుత్వం అందించిన క్రిడా కిట్లను జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి గురువారం అందించారు. ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందన్నారు. యువత క్రీడల్లో రాణించాలన్నారు. అనంతరం జోగంపల్లిలో రూ. 6 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా గంగిరేణిగూడెం గ్రామానికి చెందిన పోతురాజు రాధికకు రూ. 18వేల సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరు కాగా అందించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రాంశెట్టి లతాలక్ష్మారెడ్డి, ఎంపీడీఓ ఆమంచ కృష్ణమూర్తి, పరకాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మారెపల్లి నందం, బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు.

కమలాపూర్‌లో..

కమలాపూర్ : ప్రభుత్వం అందించిన క్రీడా కిట్లను మండల కేంద్రంలో ఎంపీపీ తడక రాణి, జెడ్పీటీసీ లాండిగె కల్యాణి గురువారం అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మౌటం రమేష్, ఎంపీడీఓ పల్లవి, ఎంపీఓ విమల పాల్గొన్నారు.

మహిళలకు అండగా సఖి

ధర్మసాగర్: ఆపదలో ఉన్న మహిళలకు సఖి కేంద్రం రక్షణగా నిలుస్తోందని సఖి వన్‌స్టాప్ కేంద్రం కేస్ వర్కర్ వినీల, లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గురువారం మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించి కరపత్రాలు ఆవిష్కరించారు. వరకట్న, లైంగిక వేధింపులు, ఆడపిల్ల వద్దని అకారణంగా గర్భవిచ్ఛిత్తి కోసం వేధింపులకు గురిచేయడం, ఇతర వేధింపులతో మానసికంగా కుంగిపోయే మహిళలకు, బాలికలకు రక్షణ కల్పిస్తున్నట్లు వెల్లడించారు. డాక్టర్లు గోపీనాథ్, స్వాతి, కవిత, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం


మాట్లాడుతున్న మొలుగూరి భిక్షపతి

దామెర: తొమ్మిదేళ్ల నుంచి పాలిస్తున్న బీఆర్‌ఎస్ ప్రభుత్వం పరకాల నియోజకవర్గంలో అభివృద్ధి చేసేందేమి లేదని మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి అన్నారు. మండల కేంద్రంలో గురువారం ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. గత ఎన్నికల ముందు బీఆర్‌ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండానే మళ్లీ హామీలు ఇస్తూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, డబుల్ బెడ్రూం, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాలు ఎంతమందికి అమలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. కేవలం బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు, వారి అనుచరులకే ప్రభుత్వం సంక్షేమ పథకాలు కట్టబెడుతున్నారని ఆరోపించారు. కేసీఆర్‌కు చిత్తశుద్ధి ఉంటే దళితులందరికీ దళితబంధు, అర్హులందరికీ గృహలక్ష్మి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లా ఉపాధ్యక్షుడు గురిజాల శ్రీరాంరెడ్డి, నియోజకవర్గ కోకన్వీనర్ మాదారపు రతన్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గన్ను సతీష్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, రమణారెడ్డి, యూత్ మోర్చ మండల ఇన్‌చార్జ్ చంద్రకిరణ్, మహిళా మోర్చ మండల అధ్యక్షురాలు పద్మ, వాజ్‌పేయి, నాయకులు ఎక్కలదేవి రమేష్, మేరుగు శ్రీను, కన్నె కొమురయ్య, శ్రీనివాస్, సంతోష్, నాగరాజు, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.


ఏఎన్‌ఎం, ఆశలకు శిక్షణ

ఐనవోలు: మండలంలోని కొండపర్తి, ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో హనుమకొండ జిల్లా ప్రోగ్రాం అధికారులు ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లకు శిక్షణ ఇచ్చారు. గురువారం డీఎస్ఓ డాక్టర్ వాణిశ్రీ, ఎన్‌సీడీ అధికారి డాక్టర్ ఉమాశ్రీ, పద్మరాణి బ్లడ్ ప్రెషర్, షుగర్, క్యాన్సర్ వ్యాధులు గుర్తించేందుకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. పల్లె దవాఖాన డాక్టర్లు సరిత, పర్వీన్, నవీన్‌కుమార్, సీహెచ్‌ఓ సునంద, సర్వసతి, హెచ్ఈఓ రాజేంద్ర ప్రసాద్, విజయలక్ష్మి, సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఎంపీపీ పరామర్శ

శాయంపేట : మండలంలోని కొత్తగట్టు సింగారం గ్రామానికి చెందిన సురేఖ మండల సమాఖ్య సీసీ గుర్రం విజయ్ తల్లి గుర్రం సరోజన ఇటీవల మృతి చెందగా ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి గురువారం పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం అశోక్, మండల అధ్యక్షుడు గంగుల మనోహర్‌రెడ్డి, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు సత్యం, రాజు, మోహన్, పాపయ్య, శ్రావణ్, ఆనందం, సంపత్ ఉన్నారు.

ఒక్కటైన ప్రేమజంట


దండలు మార్చుకున్న ప్రేమజంట

కమలాపూర్: కులమతాలు వేరైనా ప్రేమించుకున్నారు. పెద్దలను ఒప్పించి వివాహం చేసుకుందామనుకున్నారు. కానీ పెద్దలు అంగీకరించకపోవడంతో మూఢ నమ్మకాల నిర్మూలన సంఘం వ్యవస్థాపకుడు, జాతీయ అధ్యక్షుడు బైరి నరేష్ సమక్షంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట మతాంతర వివాహం చేసుకన్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాకు చెందిన మహ్మద్‌సానియా, బానోత్ నరేష్ నాయక్ ఏడేళ్లుగా ప్రేమించుకున్నారు. ఇద్దరు మేజర్లు అయినప్పటికీ మతాలు వేరు కావడంతో వీరి పెళ్లికి పెద్దలు అంగీకరించలేదు. ఈ క్రమంలో బైరి నరేష్‌ను సంప్రదించగా మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట దండలు మార్పించి వివాహం జరిపించి పోలీసులకు అప్పగించగా ఇరువురి తల్లిదండ్రులకు సమాచారం అందించారు.